# అర్థంకాని అపస్మృతి

-'అమగో'



నగనిగలాడుతున్న నీలాకాశంలో సూర్యుడు ముద్ద బంతి పువ్వులా వెలిగి పోతున్నాడు. నులివెచ్చని ఎండ పసుపు రాసుకున్న పడుచు పిల్లలా ఉంది. పొలంపచ్చని పైరుతో పాన్పులా పరుచుకుని ఉంది. పైరగాలి సవ్వడికి లేచిగుళ్ళ సొంపుతో నావకన్నె వయ్యారాలు పోతూంది. పొలంలో ఉన్న చింతచెట్టు ఎండముద్దాడుతున్నప్పుడు లేచిగుళ్ళు పరవశంతో చెట్టు ముంగిట వింత కాంతులను వెదజల్లుతూ పర్ణశాలను వేసినట్టుంది.

ఆ చెట్టు నీడ మలయమారుత సౌరభాన్ని ఆస్వాదిస్తూ నులక మంచం మీద మేను వాల్చిన సుందరానికి, ఆ వసంత సౌందర్యారాధనలో ఎద లోపల పొంగి ఉన్న తలపులు ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. ఆ తలపుల ప్రాంగణంలో కోటి దివ్వెల వెలుగులో శతకోటి ఆనందాల పరిమళాల గుభాళింపులో ఏటి ఒడ్డున మొవ్వ దగ్గర బిందెతో పమిట తొలగిన సుబ్బలక్ష్మి బొద్దుగా సిరిమల్లె చెండుగా కనిపించింది.

పెళ్ళైన తరవాత అత్తవారి ఇంటి నుండి పుట్టింటికి మొదటిసారిగా వచ్చిన సుబ్బలక్ష్మిని చూశాడు సుందరం. లేత రంగులో పసిమి ఛాయలో మిల మిల మెరిసి పోతూంది సుబ్బలక్ష్మి.

''ఏయ్ సుబ్బులూ! ఎప్పుడొచ్చావ్?'' ఆనందంతో చేయి పట్టుకుని ఆమె కన్నుల్లోకి అభిమాన పూర్వకంగా చూశాడు సుందరం. అతని కళ్ళలో కాంతి పుంజాలు.

ఆ హఠాత్పరిణామానికి ఒక్కక్షణం తబ్బిబ్బయి అతని కళ్ళలోకి కళ్ళు పెట్టి చూడలేక చూపులను నేల వాల్చింది.

ఆమె కళ్ళలో నీళ్ళ దొంతర!

ఇద్దరి మధ్య నిశ్శబ్దం రాజ్యం చేసింది.

''నామీద నీకింకా కోపం పోలేదన్నమాట''-పవిత్రంగా, మరెంతో అమాయకంగా అడిగాడు.

''నాకెందుకు నీమీదకోపం?'' భారమయిన కనురెప్పలు ఎత్తలేక ఎత్తలేక ఎత్తింది.

అతనివేపు తనచూపు పడింది.

''మరయితే సమాధానం చెప్పవేం?'' నిలదీశాడు.

''ఏం చెప్పాలి?'' ముక్తసరిగా అంది.

''మీఆయన నిన్నెలా చూసుకుంటాడు?'' తను పెళ్ళాడవలసిన సుబ్బలక్ష్మి వేరొకడి సొత్తు అయ్యింది అతను తన సుబ్బలక్ష్మిని బాగా చూసుకుంటున్నాడో లేదో నన్న ఆవేదన మనసులో రగులుతూంటే అడిగాడు.

''ఏదోలా చూసుకుంటున్నాడు. మధ్య నీకెందుకు? నా కష్టసుఖాలతో నీకేంపని?'' నిష్ఠూరంగా అంది. గొంతు బొంగరు పోయింది.

''అందుకేబాగున్నావు. దబ్బ పండులా ఉన్నావు.'' ఆమె వేపు చూస్తూ మెచ్చుకోలుగా అన్నాడు.

సుబ్బలక్ష్మికి కాళ్ళు పీకుతున్నాయి. ఒక వైపు చంకలో బిందె కూడా బరువుగా ఉంది.

''బావా! నన్ను పోనీ'' అంది.

''నిన్నేం కొరుక్కు తింటానన్న భయమా?'' అంతరంగ తరంగాలు ఒత్తిడి చేస్తూంటే ముఖం మీద ముఖం పెట్టి మాట్లాడాడు.

# డాక్ బంగ్లా!

దేశమే దరిలిందో
సందేశమే ఉప్పొంగిందో
నాకు తెలియదు —
జీపుల్లో ఊరేగించాకో
టాషల మించి 'జై' అన్నారో
నే నెరగను—
పూల దండలతో కప్పి
పంచరత్నాలు పొదిగి
వారిని
ప్రజా బంధువు లన్నారో
సేవా ధురంధరు లన్నారో
నేను వినలేదు
కాని అదే రాత్రి
చిరుగుతూ
చీం వేసిన కేకలు విన్నాను
తెల్లారి
బుడ్ల పెంకులూ
గుడ్ల డిప్పలూ
నేనే ఊడ్చి పారేశాను.

- ఎస్. గోపి

# పరివర్తన

నా మెదడు పొలపుంత మీద
మౌనం ముడుచుకు కూర్చుంది
కన్నులలో కాంతులు విక్రాంతులు
హరించుకుపోయి
నల్ల జీరలు తారాడుతున్నాయి
సిరలు, ధమనులు సమ్మె చేసి
నిరంతర శీతలాన్ని ప్రకటించాయి
నా గుండె లోపలి గదిలో పేరుకున్న
భావ శూన్యం
టచ్ మి నాట్ నాకన్న వందరెట్లు
నయం
కాని —
అక్షర కిరణం
తన చరణంతో నన్ను తాకినప్పుడు
మంచు మాటున ముత్యాన్ని నేను
మమత పొంగిన మనిషిని నేను
మండుతున్న రవిని నేను
అనుక్షణం అచ్చమైన కవిని నేను.

- బి. చంద్ర

“అంత ధైర్యం నీకుంటే ఇలా మొవ్వకాడ మాటుగా. . .” పరుషంగా అంది. ఇంకా ఎన్నో అనాలనీ సూటిగా నిలదీసి మాట్లాడాలనీ అనుకుంది. పెదవుల నుంచి మాట రావడంలేదు.

“మాటలు బాగా నేర్చావు. నీ ఆయన నెమ్మదస్తుడులా ఉన్నావు. పెడసరంగా మాట్లాడుతున్నావ్.” ఆమె ముంజేతిని అనురాగంతో గట్టిగా ముద్దు పెట్టుకొని వదిలేశాడు. అనురాగపు రెక్కల వెనక నిస్పృహల వేడి నిట్టూర్పుతో ఆమె హృదయం లోపల ఏదో సుతిమెత్తని కదలిక. జీవన ప్రాంగణంలో అర్థంకాని అపశ్రుతి ఆమె మనసును కలచివేసింది. ఏదో మూగ వేదన. కలత చెందిన మనసుతో వడివడిగా అడుగులు వేసుకుంటూ వెళ్ళిపోయింది సుబ్బలక్ష్మి.

ఆమె వెళ్ళిన వేపు చూసి, ఆ నడకలోని తిరస్కృతికి అతడి మనసు భారంతో మూలిగింది. పర్యవసానంగా సుందరం కళ్ళలో నీళ్ళు చెమర్చాయి. తీయని తలపులలో ఒక్కసారిగా అంధకార నైరాశ్యం అలముకుంది. కలలు చెల్లాచెదరయ్యాయి. ఊహాల సౌధం పేకమేడలా కూలింది. తన కలల పంట సుబ్బలక్ష్మి కనుమరుగయ్యింది. హృదయంలో కల్లోలం చెలరేగింది. తీయని బాధ గుండెను పిండేస్తూంటే ఇటూ అటూ మంచం మీద పొర్లాడు సుందరం.

• • •

దూరంలో జనసందోహం. వాళ్ళముందు పోలినాయుడు ఠీవిగా, దర్పంగా నడుస్తున్నాడు. పోలినాయుడు ఎవరోకాదు! ఆ ఊరి మునసబు. నోట్లో లంకాకు చుట్ట. కుడి చేతివేళ్ళు నోట్లో చుట్టని ఉంగరం తిప్పుతున్నాయి సుతారంగా. ఎడమ చేతి చిటికెన వేలికి మల్లు పంచెకొన. నడుస్తున్నప్పుడు కిర్రు చెప్పుల శబ్దం— జనసందోహానికి ముందు ఒక ప్రత్యేకత నిలుపుతూంది.

చిన్నా పెద్దా పరుగు నడకతో వస్తున్నారు. మునసబు వెనకాల పెద్దవాళ్ళ చేతుల్లో కర్రలు బుసకొడుతున్న నాగుల్లా ఉన్నాయి. జనం చేస్తున్న చప్పుడుకి పచ్చిక మేస్తున్న పశువులు అస్తవ్యస్తంగా దౌడు తీస్తున్నాయి. ఆకాశం ధూళితో చెదపట్టినట్టుగా ఉంది.

“ఆగండి! మీరేం తొందర పడవద్దు. నేను సాఫీగా మాట్లాడతాను” అంటున్నాడు జనంవేపు తిరిగి మునసబు. అతని మాటలు పట్టించుకునే ధోరణిలో లేరు వాళ్ళు. ఎవరి అభిప్రాయం వాళ్ళది. వాళ్ళ కళ్ళలో నిప్పులు, సుందరం పడుకున్న మంచం దగ్గరికి వచ్చి అతని మీద ఒక్కుమ్మడిగా కర్రలు కత్తుల్లా ఝుళిపించారు. భూమి కంపించి నట్టయింది.

• • •

“అబ్బా!” అంటూ పెద్ద పెట్టున కేక వేశాడు సుందరం. ఫెళఫెళమని ఉరుము గుండె పగిలేలా ఎక్కడో ఉరిమింది.

“ఏటయిందండీ?” అడిగాడు సడన్ బ్రేక్ వేస్తూ లారీ డ్రైవరు. కీచుమని శబ్దంతో మూలుగుతూ లారీ ఆగింది. వర్తమానంలో పడ్డ జీవితంతో ఆనందానికి దూరమయిన సుందరం. సుందరం చూపు సర్‌సర్‌మని శబ్దం చేసే వైపర్స్‌పై పడింది. వెచ్చని హాయి గాలిపే చిటపట చినుకులు చీదరించే విధంగా వర్షంగా మారాయి.

రోడ్డుకు ఇటూ అటూ నీళ్ళు పర్రున కాల్వ కట్టుతూ జోరుగా సందడిగా పోతున్నాయి.

“అరె! వర్షం బాగా పడుతూందే!” అనకుండా పైకి అన్నాడు సుందరం. వర్షం హోరులో ఆ మాటలు కలిశాయి.

అతని పరిస్థితిని అర్థం చేసుకున్నవాడిలా “భలే వారండి. పట్టపగలే ఏలవరింత లేటండి!” అని నవ్వుకుంటూ లారీ స్టార్టు చేశాడు డ్రైవరు.

గాలి ఉధృతం హెచ్చింది. వాన జోరు పెరిగింది. సుందరం గుండె అల్లల్లాడి పోయింది. వర్షపు జల్లు లోపలికి కొట్టి సుందరం ముఖాన్ని తడిపింది. లారీ గమ్యానికి పరుగులు తీస్తూంది.

ఏమీ తోచక సుందరం మౌనంగా చూస్తున్నాడు.

• • • •

“ఒరేయ్ సుందరం! నీకు దణ్ణం పెడతాను. బుద్ధి లేదుందో చెప్పురా? నీకు పుణ్యం వుంటాది నాయు నారేయ్! నీకు మొక్కుతాను. నలుగురి నోట్లో పడకముందే గప్ చిప్‌గా దాన్ని తీసుకొచ్చిరా. నీతోటది పూసు లాడినందుకే దాని మొగుడు దాన్నొగ్గేసిడు గందా! ఈ సంగతి అడికాడ పొక్కి వారంటే దాన్నేలుకుంటాడంటావా? ఆ దేడనున్నాదో చెప్పురా? దాన్నేదంబావా ఏమంబావా సేసినావేట్రా? ఓలమ్మో! ఓర్నాయనో! నా కూతురు రేటయి పోనాది బాబోయ్?”

పెద్ద నోరూ కొట్టుకుంటూంది సుందరం మేనత్త ముత్యాలమ్మ.

ఏమాట కామాట చెప్పాలి. మేనత్త కూతురు సుబ్బలక్ష్మి అంటే సుందరానికి వల్లమాలిన ఇష్టం. ఆమె కమ్మని కంఠంలో సన్నని సంగీతంలా జాజి మల్లెల సౌరభాల ప్రణయరాగం అతని హృదయానికి నవోదయం. చిరుగాలుల గిలిగింతల్లో, పూలబాలల నును సిగ్గుల్లో ఆమె పరవశించి పోతున్నప్పుడు— ఆమె వలపుల పరిమళం ఆఘ్రాణించి ఆనందించే వాడతను.

తను,సుబ్బలక్ష్మి ఎన్నో ఆశలు పెంచుకున్నారు. ఎన్నో కలలు కన్నారు. ఆ కలలు కలలుగానే మిగిలిపోయాయి. సుందరం తండ్రి సింహాలును డబ్బు రాక్షసి కళ్ళు కప్పింది. అతని మనస్సు బండగా మారింది. బంధుత్వాన్నికూడా త్రోసిరాజన్నాడు. కొడుకును కొన్ని వేల కట్నానికి అమ్ముదామనే వెర్రి ఆశ రక్తనాళాల్లో జీర్ణించుకు పోయింది.

సింహాలు భాషలో చెప్పాలంటే “కొడుకుని ఎందుకు సదివిత్తున్నానో ఈసొంత్రి నా కొడుకులికి ఏం తెలుద్ది? యేలకు యేలు పోత్తున్నాను బేత్తుడి బతుక్కి కాదు. జానెడు పొట్టకి కాదు అణ్ణే సదువుల ఎట్టింది. లాభంగా మార్చాలంటే కట్నం మార్కెట్టులో పెట్టాలి. పెట్టిన పెట్టుబడికి లాభం సూడాలి. లాభంగా మార్చాలంటే కట్నం లేన్దే ఎలా? కట్నం కోసమే నా కొడుకుని సదివిత్తున్నాను. కుర్నాయాల! పేమ గీమ అంటే మక్కెలిరగదంతాను” అంటాడు సింహాలు.

సింహాలు చెడ్డవాడో, మంచివాడో అటుంచితే అనుకున్నది సాధిస్తాడు. అందుకే స్వయాన చెల్లెలు మాటకూడా వినకుండా సుందరంపై ఆశలు పెట్టుకో వద్దన్నాడు. సుబ్బులక్ష్మి పెళ్ళి ఇంకెవరితో నయినా చెయ్యనున్నాడు. ఈ విషయంలో కయ్యం ఎందుకు గాని, వియ్యం వద్దన్నాడు.

సింహాలు మనస్తత్వం తెలిసిన ఒక శుభముహూర్తాన దూరపు బంధువు ఈర్నాయుడుతో సుబ్బులక్ష్మికి పెళ్ళి చేసింది. తండ్రిని ఎదిరించలేని సుందరానికి మనస్తాపం మిగిలింది. మనసిచ్చిన సుబ్బులక్ష్మిని మరిచిపోలేక పోతున్నాడు. ఒక బంధువుగా అప్పుడప్పుడు సుబ్బులక్ష్మి ఇంటికి వెళ్ళేవాడు. వాళ్ళిద్దరి చనువును అపార్థం చేసుకున్నాడు యీర్నాయుడు. మనసు ద్వేషంతో కొట్టుమిట్టాడు తుంటే పుట్టింటికి దిగబెట్టేశాడు సుబ్బులక్ష్మిని. అలా సుబ్బులక్ష్మిని వదిలేసి మూడు నెలలయింది. రాకపోకలు లేవు. తన పరిస్థితికి కుళ్ళి కుళ్ళి ఏడవడం తప్ప మరింకేమీ చేయలేని నిస్సహాయురాలయింది సుబ్బులక్ష్మి.

* * * *

"బాబూ! మీ జంక్షన్ వచ్చేసింది." లారీ ఆపుచేసి అన్నాడు డ్రైవరు.

లారీ కుదుపుకి కలల వూబిలోంచి మళ్ళీ వర్తమానంలోకి వచ్చాడు సుందరం. డ్రైవరుకు ఇవ్వవలసిన బాడుగ ఇచ్చి కిందికి దిగాడు. వాన జోరు తగ్గింది. తన వూరు ఇంకా మూడు మైళ్ళు ఉంది. కాలిబాటను వెళ్ళాలి. దగ్గరలో టీ కొట్టు. దాన్ని ఆనుకుని పోలీసు స్టేషన్ జేగురు రంగుతో బావిలా కనిపిస్తూంది. వరండా మీద రైటరు పుస్తకాలు ముందేసుకుని కూర్చున్నాడు, చిత్రగుప్తుడులా. భుజంమీద తుపాకీ పెట్టుకుని ఇటూ అటూ పచార్లు చేస్తున్నాడు సెంట్రీ. అతన్ని చూడగానే కూడ బెట్టుకున్న ధైర్యం కాస్తా పిట్టలా ఎగిరిపోయింది. ముందుకు వెళ్ళే ధైర్యం లేక టీ కొట్టులోకి వెళ్ళాడు సుందరం. వేడి టీ తాగుతూంటే నరాలు వేడెక్కాయి. కాస్త తెలియని ధైర్యం వచ్చింది. ఆకాశంలో నల్లని మబ్బులు. పైన వాన తుంపర. వర్షం తగ్గే సూచన కనపడడం లేదు. గత్యంతరం లేక బయలుదేరాడు పిల్లిలా అడుగులు వేసుకుంటూ. పోలీసు స్టేషన్ దాటాడు.

కంకర రోడ్డు మట్టి కొట్టుకుని ఉంది. వర్షపు నీళ్ళలో కాళ్ళు బురద పట్టాయి. మలుపు తిరిగాడు. మరో మలుపు. మరో మలుపు. రోడ్డు ఆగిపోయింది, పరింక ఎదగలేనని. సంధ్య చీకట్లు కమ్ముకున్నాయి నలు దిశలా. చెట్ల ఆకుల నుండి చినుకులు టప్ టప్ మంటూ రాలుతున్నాయి. కంటి రెప్పలు రెప రెప లాడుతున్నాయి. ఎంత దూరంగా నెట్టుదామంటే అంత దగ్గరగా తన మస్తిష్కం చుట్టూ ఆలోచనలు ముసురుతున్నాయి.

ఆ రోజు సాయంత్రం నాలుగు గంటలు కావస్తూంది. కాలేజీ మెన్స్ హాస్టలు నుండి వస్తున్నాడు సుందరం స్నేహితులతో, అమ్మవారి పండగ చూద్దామని. నాలు గామడల దూరంలో సుబ్బులక్ష్మి ఎదురుగా వస్తూ కనిపించింది. పని ఉందని స్నేహితులకు గుడ్‌బై చెప్పి జోరుగా అడుగులు వేస్తూ సుబ్బులక్ష్మిని కలిశాడు సుందరం. సుబ్బులక్ష్మి పక్కనే కొంచెం ఎడంగా వాళ్ళ రైతు, మనసబు కుటుంబం ఉన్నారు. సంజ్ఞ చేస్తూ సుబ్బులక్ష్మిని ఆగమన్నాడు సుందరం. సుబ్బులక్ష్మి నెమ్మదిగా అడుగులు వేస్తూ ఆగింది. ఇంతలో ఉప్పెనలా జన సందోహం వచ్చింది. పులివేషాలు, కోయవేషాలు, డప్పులు డమరుకాలతో రోడ్డుపై పెద్ద కోలాహలంగా జాతర ప్రజ వెళుతున్నారు. జనం తొక్కిసలాట మొదలయింది. అమ్మవారి 'సిరిమాను' చూడ్డానికి మేడల మీద, మిద్దెల మీద జనం కిక్కిరిసి ఉన్నారు. అనుకోకుండా ఒక్కసారి జన సందోహం హెచ్చింది. ఆ జనం రద్దీలో పక్కగా ఉన్న సుబ్బులక్ష్మి ఎటు వెళ్ళిందో పోల్చుకోలేక పోయాడు, సుందరం. కాలవగట్టు పై నిలుచుని చుట్టూ పరికించాడు. చాన్నాళ్ళ తరవాత సుబ్బులక్ష్మి కనబడడంతో కాస్సేపు మాట్లాడదా మనుకున్నాడు. కాని, జన సందోహంలో వీలయింది కాదు. అవ్యక్తమయిన బాధతో కనుచూపు మేర వరకు చూసి చూసి వెళ్ళిపోయాడు. సిరిమాను మూడవ విడతగా తిరిగి వెళ్ళిపోయింది. నెమ్మదిగా జనం పలచబడ్డారు. సుబ్బులక్ష్మి బంధువుల ఇంటికి వెళ్ళాడు సుందరం. జాతరకు వెళ్ళిన సుబ్బులక్ష్మి బంధువులతో ఇంకా ఇంటికి రాలేదని తెలుసుకున్నాడు. మళ్ళీ వస్తానని వాళ్ళ బంధువులతో చెప్పి హాస్టలుకి వెళ్ళాడు. భోజనం చేద్దా మనుకున్నాడు. కాని, ఎందుకో భోజనం చేయ బుద్ధి కాలేదు. మళ్ళీ సుబ్బులక్ష్మి బంధువుల ఇంటికి వచ్చాడు సుందరం. సుబ్బులక్ష్మి గురించి మనసబు బంధువుల్ని, రైతును అడిగాడు. వాళ్ళు వింతగా సుందరాన్ని చూశారు.

"నీతోనే గందా తీసుకెళ్ళావు? ఏమయినాది? నీతో రానేదా?" తిరిగి వాళ్ళు ప్రశ్నించడంతో ఆ ఎదురు ప్రశ్నలు సుందరానికి గాభరా పుట్టించాయి. గుండెలో రాయి పడింది. తనతోను లేక వాళ్ళతోను లేక సుబ్బులక్ష్మి ఏమయినట్టు? ఆ జనంలో సుబ్బులక్ష్మి ఏమయినట్టు? పోనీ! ఆ వూరు సుబ్బులక్ష్మికి కొత్త ఏమీ కాదు. సుబ్బులక్ష్మికి విజయనగరంలో చాలా మంది బంధువులు ఉన్నారు. కొంపదీసి ఇంకే బంధువుల ఇంటి కయినా వెళ్ళిపోయిందా? చాలా ఆశ్చర్యంగా సుందరం చేష్టలుడిగి నిలుచుండిపోయాడు. తానెప్పుడు ఎటువేపు వెళతాడు? మరునాడు ఉదయాన్నే పొలం పను లున్నాయని, ఆ సంగతేదో నువ్వే చూసుకోమన్నట్టు తన వూరి వాళ్ళంతా ఆ బాధ్యత సుందరానికి అప్పజెప్పి బండి పూనుకుని వెళ్ళిపోయారు. సుందరానికి ఏమీ పాలు పోలేదు. భారంగా అడుగులు వేసుకుంటూ హాస్టలు వేపు దారి తీశాడు, సుందరం.

• • •

సుందరం నడుస్తూ నడుస్తూ ఆగాడు. కాళ్ళు జివ్వు మన్నాయి. మోకాటి నీళ్ళు దాటుకుని పొలం గట్టు వెంబడి నడిచి ఇల్లు చేరాడు. బయట చీకటి దట్టంగా వ్యాపించింది. వూరు సద్దు మణిగింది. వూరిలోకి రాగానే ఇద్దరు రైతులు చుట్టకాలుస్తూ మధ్య మధ్య తుపుక్కున వూస్తూ, సుందరాన్ని చూసి "ఏటల్లుడూ, యీ ఏళప్పుడొచ్చావ్ — బాగున్నావా?" అని పలకరించారు.

"ఆఁ బాగున్నాను" అని బెదురు బెదురుగా సాగిపోయాడు సుందరం.

కిటికీలోంచి దీపపు వెలుతురు నీరసంగా కనబడుతూంది. ఇంట్లో సుందరం తల్లి సామాన్లు ఏవో సర్దుకుంటూంది. తడిసిన బట్టలతో, అదురుతున్న గుండెను పట్టుకుని ఇంట్లోకి వెళ్ళాడు. అనుకోకుండా వచ్చిన కొడుకుని చూసి ఆశ్చర్యపోయింది తల్లి. "వానలో తడిసి ఈ రాత్రప్పుడు ఎలా వచ్చావ్?!" అంది. సుందరం జవాబివ్వలేదు. తలుపు వేసి మంచంపై కూర్చున్నాడు. తువ్వాలు తెచ్చి ఇచ్చింది తల్లి. తల తుడుచుకుంటూ ఇల్లంతా వింతగా



పద్మపాణి

ఫోటో— ఎస్. శివశంకరయ్య (కొత్తగూడెం)

చూశాడు. ప్రశాంతంగా ఉంది వాతావరణం. బట్టలు మార్చుకుని, భోజనం చేస్తూ, "నాన్న ఏరమ్మా?" అని అడిగాడు. భూమి అమ్మకం విషయంలో రెండు రోజుల క్రితం శ్రీకాకుళం వెళ్ళారని చెప్పింది. తల్లి సుబ్బులక్ష్మి విషయంలో ఎన్నో ప్రశ్నలు వేస్తుం దనుకున్నాడు. మందలింపుగా నయినా నాలుగు మాట లంటుం దనుకున్నాడు. కాని, ఆ ప్రస్తావనే రాకపోవడం చూసి ఆశ్చర్యపోయాడు సుందరం. "అలసిపోయి వచ్చావు పడుకో. ఉదయం మాట్లాడుకుందాం" అంది తల్లి. యాంత్రికంగా పక్కపై మేను వాల్చాడు సుందరం.

నాలుగిళ్ళ అవతల గుడ్డి దీపపు మసక వెలుతురులో భర్త వెచ్చని కౌగిట్లో ప్రశాంతంగా గువ్వలా ఒదిగిపోయింది సుబ్బులక్ష్మి. *